# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం | 4 | మార్చి | 2025 | పేజీలు: 4


### ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి

# సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణికి64 దరఖాస్తులు.. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి



2

### రాష్ట్ర ప్రభుత్వం చొరవతో జాయింట్ వెంచర్

# కంపెనీ ఏర్పాటు



చరిత్రాత్మక ఒప్పందం, సింగరేణి విస్తరణలో గొప్ప ముందడుగు

సింగరేణి - ఆర్.వీ.యూ.ఎన్.ఎల్ ఆధ్వర్యంలో 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు

1500 మెగావాట్ల సోలార్, 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ

**రామకృష్ణాపూర్, మార్చి 3(ప్రజాజ్యోతి):** 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో మరో గొప్ప వ్యాపార విస్తరణకు నాంది పడింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోని విద్యుత్ సంస్థతో కలిసి సంయుక్తంగా 3100 మెగావాట్ల సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందడుగు వేసింది. సోమవారం రాజస్థాన్ లోని జైపూర్ లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాజస్థాన్ ఇంధన శాఖ మంత్రి హీరాలాల్ నగర్ సమక్షంలో సింగరేణి, రాజస్థాన్ ..మిగతా 2లో

### నిరంతర కఠోర శ్రమ వల్ల

# ఉన్నత స్థాయి క్రీడల్లో రాణించవచ్చు

జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్

రాష్ట్రస్థాయి క్రీడల్లో పథకాలు సాధించిన పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ

ఒక బంగారు, ఒక కాంస్య, 8 ర జత సాధించిన ఏడుగురు సి బ్బంది

భవిష్యత్తులో మరిన్ని పథకా లు సాధించే దిశగా కృషి చేయాలని సిబ్బందికి సూచన

శాలువాతో సత్కరించి, సిబ్బం దిని అభినందించిన జిల్లా ఎస్పీ

8 అంశాలు 10 పథకాలు సాధించిన సిబ్బంది



2

# అక్రమ మద్యం పట్టివేత

**బోథ్, మార్చ్ 3 (ప్రజా జ్యోతి)** తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో గల ఘన్ పూర్ చెక్ పోస్ట్ వద్ద ఆదివారం అక్రమంగా తరలిస్తున్న మధ్యాన్ని పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ జుల్ఫికర్ అహ్మద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వివరాలను తెలుపుతూ సరిహద్దు చెక్పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో బజార్హత్నూర్ మండలంలోని దేగామ గ్రామానికి చెందిన చెవ్వ శ్రీనివాస్ అనే వ్యక్తి మహారాష్ట్ర నుండి మోటార్ సైకిల్ పై అక్రమంగా తరలిస్తున్న మద్యం ను పట్టుకున్నట్లు పేర్కొన్నారు. పట్టుకున్న మద్యం విలువ సుమారు 8400



రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా నాన్ డ్యూటీ పెయిడ్ సుంకం చెల్లించకుండా రవాణా చేస్తున్న మద్యంతోపాటుగా వాహనాన్ని సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ మేరకు శ్రీనివాస్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా మహారాష్ట్ర చెందిన లిక్కర్ మద్యం దేశి దారు తీసుకువచ్చిన అమ్మిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



### ఎండిపోతున్న పంటలను

# కాపాడండి

**కడెం,మార్చి 3 (ప్రజా జ్యోతి):** మండలంలోని పలు గ్రామాల్లో సాగు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, సాగు నీరందించి తమ పంటలను కాపాడాలని రైతులు కోరుతు న్నారు.మండలంలోని ఎలగడ ప, పెత్తర్పు, మాసాయిపేట్, కొ త్త మద్దిపడగ, పెద్దూర్ తండా, గ్రామాల వరి పంటలకు సదర్ మాట్ కాలువ ..మిగతా 3లో



## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణి కి 64 దరఖాస్తులు

### అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

**ఆదిలాబాద్ బ్యూరో (ప్రజా జ్యోతి)** ప్రజావాణి అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ఆదేశించారు.ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో భా గంగా కలెక్టరేట్ సమావేశ మం దిరంలో అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్య ల పై ఆయా శాఖలకు సంబం ధించిన అర్జీలు 64 వచ్చాయ ని తెలిపారు. మున్సిపల్, పం చాయితి, విద్యా, వైద్యం, ఇరిగే షన్, రెవెన్యూ, తదితర శాఖల కు సంబంధించిన అర్జీలు స్వీక రించి, సంబంధిత అధికారుల ను తక్షణమే పరిష్కరించాలని సూ చించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు,రెవెన్యూ విభాగం, తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుకు ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



**కడెం,మార్చి 3 (ప్రజా జ్యోతి):** కవ్వాల్ అభయారణ్యంలోని అటవీ ప్రాంతంలో ఓ యువకు డు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడని కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపా రు. సోమవారం కడెం మండ లం ఉడుం పూర్ గ్రామ సమీ పంలోని అటవీ ప్రాంతంలో ఓ యువకుడు చెట్టుకు టవల్ తో ఉరివేసుకొని ఆత్మహత్యకు పా ల్పడ్డాడు. మృతుడు ఆదిలా బాద్ జిల్లాకొలాంగూడకు చెం దిన ఆత్రం నాయక్,(24)గా స్థా నికులు గుర్తించారు. ఈ విష యం తెలుసుకున్న కడెం పోలీ సులు ఘటనా స్థలానికి చేరు కొని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి మృతుని వివరా లు, మృతికి గల కారణాలపై పోలీసులు విచారిస్తున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం చొరవతో జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి...

విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ అధికారులు ఈ మేరకు కీలక ఒప్పందం చేసుకున్నారు.ఈ ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టమని, త్వరలోనే ఇది కార్యాచరణలోకి వస్తోందని, సింగరేణి వ్యాపార విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం ఇది ఎంతగానో దోహదం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అపార బొగ్గు నిల్వలతో థర్మల్ విద్యుత్ కు నిలయంగా రాజస్థాన్ రాష్ట్రం సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా దేశంలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాయన్నారు. పురోగతి పంథాలో సాగుతున్న ఈ రెండు రాష్ట్రాలు తమ భౌగోళిక పరిస్థితులను అవకాశాలుగా మలచుకోవడానికి పరస్పర సహకారంతో ముందుకు రావడంతో దేశ ఇంధన రంగంలో విప్లవాత్మకమైన మార్పునకు శ్రీకారం చుట్టినట్లు అయిందన్నారు.తెలంగాణ– రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుందన్నారు. ఇరు సంస్థలు జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ను, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేయనున్నాయని, పెరుగుతున్న దేశ విద్యుత్ అవసరాలకు ఈ ఒప్పందం ఎంతో దోహదపడనున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా వినియోగదారులకు చవకైనా విద్యుత్ ను అందించగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ఈ ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజస్థాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ ఇప్పటివరకు తమ రాష్ట్ర విద్యుత్తు శాఖ కోల్ ఇండియా అనుబంధ సంస్థలతో మాత్రమే ఇటువంటి ఒప్పందాలు చేసుకొందని, ఇప్పుడు దక్షిణాదిలో ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థగానే కాక థర్మల్, సోలార్ విద్యుత్ రంగాలలో అనుభవం ఉన్న సింగరేణితో ఒప్పందం కుదరడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. సింగరేణికి గల అనుభవం రీత్యా ఒప్పందంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులతో పాటు రానున్న కాలంలో మరిన్ని కొత్త ప్రాజెక్టులు కూడా సింగరేణితో కలిసి పని చేయడానికి తమ రాష్ట్ర విద్యుత్ శాఖ సానుకూలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర ఇంధన శాఖ అడిషన్ చీఫ్ సెక్రటరీ అలోక్, తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ శ్రీకృష్ణ భాస్కర్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, సింగరేణి డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

**ఒప్పంద వివరాలు**

ఈ ఒప్పందం ప్రకారం 1600 మెగావాట్ల (2%ఇ%800మె.వా) థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతోపాటు 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. మొత్తం పెట్టుబడిలో సింగరేణి సంస్థ 74 శాతం వాటాను, రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ 26 శాతం వాటాను చెల్లించనున్నాయి. రాజస్థాన్ ప్రభుత్వం తన వాటా కింద చెల్లించాల్సిన 26 శాతం ధనాన్ని సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు అవసరమైన స్థలాలు, మౌలిక సదుపాయాల రూపంలో కాగా, సింగరేణి తన వాటాగా అంగీకరించిన 74 శాతాన్ని ధన రూపంలో చెల్లించనుంది. ప్లాంట్ల ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని అన్ని రకాల అనుమతులతో సింగరేణికి ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్పగించనున్నది. ఈ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తు కొనుగోలుకు సంబంధించి డిస్కములతో



ఒప్పందాలు (పీపీఏ) తదితర అంశాలను రాజస్థాన్ ప్రభుత్వ విద్యుత్ శాఖ వారు చేపట్టనున్నారు. పరస్పర అవగాహనతో లాభదాయకంగా ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తారు.

**ఒక్కసారిగా మారిపోనున్న సింగరేణి ముఖచిత్రం**

సింగరేణి సంస్థ ఇప్పటివరకు కేవలం తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై తన బొగ్గు ఉత్పత్తి థర్మల్, సోలార్ రంగాలలో అడుగు పెట్టి విద్యుత్ ను ఉత్పత్తి చేస్తోంది. ప్రస్తుతం 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఏర్పాటు చేయగా అదే ప్రదేశంలో మరో 800 మెగా వాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. అలాగే ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థ 2026 నాటికి 450 మెగావాట్లకు పైగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి బొగ్గు సంస్థల్లో నెట్ జీరో కంపెనీగా నిలవాలని ప్రణాళికా బద్ధంగా ముందుకుపోతుంది. వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ వద్ద ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే ప్రాజెక్టును చేపట్టింది. ఇది మరో 30 రోజుల్లో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించనుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఇదే ప్రాంతంలో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగిస్తుంది. ఇదిలా ఉండగా ఈరోజు రాజస్థాన్ ప్రభుత్వంతో చేసుకుంటున్న 3100 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక ప్రాజెక్టుల ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలవనుంది.రాష్ట్ర ప్రభుత్వం అంగీకారంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో, సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ ఈ ఒప్పందం కోసం గత ఏడాదికాలంగా ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆయన రాజస్థాన్ రాష్ట్రాన్ని సందర్శించి సోలార్ ప్లాంట్లకు అనువైన ప్రదేశాలను అన్వేషించి రావడం జరిగింది. సింగరేణి సంస్థకు పటిష్టమైన ఆర్థిక పునాది భవిష్యత్తును కల్పించడం కోసం ఈ ఒప్పందం కీలకంగా మారనుంది.

# నిరంతర కఠోర శ్రమ వల్ల ఉన్నత స్థాయి క్రీడల్లో రాణించవచ్చు






**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 3, (ప్రజా జ్యోతి)** నిరంతరం కఠోర శ్రమ వల్ల ఉ న్నత స్థాయి క్రీడల్లో రాణించ వచ్చని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. మూడవ రాష్ట్రస్థా యి పోలీసు క్రీడలు రెండు నె లల పాటు కరీంనగర్ లో జరిగి న సందర్భంలో ఆదిలాబాద్ జి ల్లా నుండి పాల్గొన్న పోలీసు సి బ్బందికి 8 రంగాలలో 10 పథ కాలను సాధించి జిల్లా కీర్తిని నిలబెట్టారు. ఈ పది పథకాల ను ఏడుగురు సిబ్బంది సాధిం చ డం హర్ష నీయం.ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐపిఎస్ స్థానిక పోలీసు ము ఖ్య కార్యాలయంలో సిబ్బందిని ఆహ్వానించి సాధించిన పథకా లను ప్రశంసా పత్రాలను అంద జేసి శాలువాతో సత్కరించి అ భినందించారు. ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిరంతరంగా కఠోర శ్రమవల్ల భవిష్యత్తులో మరిన్ని పథకాల ను సాధించవచ్చు అని సిబ్బం దికి తెలిపారు. 7 గురు సిబ్బం ది సాధించిన పథకాలు పోటీ చేసిన అంశాల వివరాలు ఇలా ఉన్నాయి.

1) ఏ రూప – ఉమెన్ కానిస్టే బుల్ జైనథ్ పోలీస్ స్టేషన్ – యోగ లో– రాష్ట్రస్థాయిలో బంగారు పతకం.

2) పి మీర్ సింగ్ – కాంస్య పథ కం – రెజ్లింగ్ – క్యూఆర్టి అదిలా బాద్.

3) కె ముఖేష్ కుమార్ – 2 రజ త పథకాలు – కరాటే, కుమటో – ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్

4) ఏ రుచిత – రజత పథకం – జావలిన్ త్రో – ఏ ఆర్ హెడ్ కోటర్స్

5) పి మీర్ సింగ్ – రజత పథ కం – వెయిట్ లిఫ్టింగ్– క్యూఆ ర్టి అదిలాబాద్.

6) ఎండి నస్మోద్దీన్ – రజత పథకం – వెయిట్ లిఫ్టింగ్ – క్యూఆర్టి అదిలాబాద్.

7) పి పూజ – 2 రజత పథకా లు – 4 %ఇ% 100 రిలే మరియు 200%ఎ% పరుగు – ఏఆర్ హెడ్ కోటర్స్ ఆదిలాబాద్

8) ఏం రోహిణి – రజత పథకం – 4 %ఇ% 100 రిలే – ఏఆర్ హెడ్ కోటర్స్ ఆదిలాబాద్

ఈ అంశాలలో ఏడుగురు సిబ్బంది 10 పథకాలను సా దించారు. సిబ్బంది అందరూ ప్రతి రోజు వ్యాయామం చేస్తూ, వారు సాధించిన అంశాలలో మరింతగా శ్రమిస్తూ మరిన్ని ఉ న్నత స్థాయి పథకాలను సా ధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్ట ర్లు డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, సీసీ దుర్గం శ్రీనివాస్, ప్రజా ఫి ర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు





**బోథ్, మార్చ్ 3 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక వేదం పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి పథకాలను సాధించినట్లు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పచ్చిపాల సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరాలను తెలుపుతూ మూడవ జాతీయ ఇన్విటేషన్ ఛాంపియన్ షిప్ నిర్వహించిన కరాటే పోటీల్లో పలువురు విద్యార్థులు సత్తా చాటి మెడల్స్ పొందినట్లు తెలిపారు. ముఖ్యంగా కరాటే కటస్ విభాగంలో జోహా, మేఘన, హరిణి, అభిలాష్, సాయి వర్ధన్, శ్రీ చరణ్, సంహిత, లు ఉత్తమ ప్రతిభ కనబరిచి బ్రాంజ్ సిల్వర్ లతో కూడిన పథకాలను పొందినట్లు పేర్కొన్నారు. అలాగే పథకాలను సాధించేలా తీర్చిదిద్దిన కరాటే మాస్టర్ రాజేశ్వర్ ను ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఇందిరమ్మ ఇల్లా నిర్మాణానికి భూమి పూజ

### జైనుర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్

**జైనూర్ మార్చ్ 03 (ప్రజా జ్యోతి)** కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా జైనూరు మండల కేంద్రంలోని మార్లవాయి గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి జై నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుమేత విశ్వనాథ్ మర్ల వై తాజా మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర సోమవారం భూమి పూజ చేసి మారకొట్ ఇచ్చి పనులు ప్రారంభించారు మోడల్ పథకంలో భాగంగా 52 ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేశారు. కూడు,గూడు,నీడలేని పేద ప్రజలకు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆసరాగా ఉంటూ అన్ని పథకాలను ప్రతి లబ్ధిదారుల చేరేవరకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని మార్లవాయి మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్ రావ్ అన్నారు. పది సంవత్సరాలపాటు..నీడ ఆశ్రమను కల్పించని వాళ్ళు.. పేద ప్రజలకు అందిస్తున్న పథకాలని చూసి ఉరువలేక.. కమిషన్ లీడర్లు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత 200 యూనిట్ల విద్యుత్ పంపిణీ, 500 కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పథకంలో మెరుగైన వైద్యం, కొత్త రైసన్ కార్డు పంపిణీ,నాడు,నేడు ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు కట్టించిన ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కష్ట సుఖాన్ని తెలుసుకొని ప్రతి గ్రామానికి అభివృద్ధి చేయడం మా సర్కార్ బాధ్యతని జైనూర్ కమిటీ చైర్మన్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్. అన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ ఎంపీడీవో సుధాకర్ రెడ్డి,జైనూర్ తాసిల్దార్ మరియు మార్లవాయి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అడ బీర్ షా, ఏ ఈ రత్నం , ఎం పి ఓ మోహన్, గ్రామపంచాయతీ కార్యదర్శి మనోజ్, జైనూర్ మార్కెట్ కమిటీ మెంబెర్స్ మండాడి లింగు, సార్ మెడి జూగ్నక దేవ్ రావ్,దేవారి హన్మంత్, హైమన్ డార్ఫ్ యూత్ అధ్యక్షులు మడవి మధు రాజ్ రావ్,గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





## పిర్యాదు చేసినా చర్యలు శూన్యం

### తహసీల్దార్ పిర్యాదు చేసినా కదలని పోలీస్ యంత్రాంగం

### ఒత్తిళ్ళతో కేసు పక్కదారి పడుతుందంటూ స్థానికుల అనుమానం

**ప్రజాజ్యోతి మార్చి 3(చెన్నూరు)** చెన్నూరు చరిత్రలోనే ఉత్కంటం రేపిన శనిగకుంట మత్తడి పేల్చివేత వ్యవహారం తరహాలోనే పట్టణంలోని ప్రభుత్వ స్థల ఆక్రమణ యత్నం కుట్ర పన్నుతున్నప్పటికీ, ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్చరికా బోర్డు మాయం చేసిన వారిపై తహసీల్దార్ పిర్యాదు చేసినా పోలీసుల్లో కదలిక కరువైంది. పిర్యాదు చేసి పది రోజులు గడుస్తున్నా గత కొద్దేళ్లుగా అట్టి స్థలాన్ని ఆక్రమించేందుకు కుట్ర పన్నుతున్న అనుమానితులను వదిలి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికంగా విమర్శల వర్షం కురుస్తుంది. గతంలో విలేకరుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన స్థలంలో ఇటీవలే ఏర్పాటు చేసిన ప్రభుత్వ హెచ్చరికా బోర్డును ఏర్పాటు చేయగా, రాత్రికి రాత్రే మాయం చేసిన వ్యక్తులపై చెన్నూరు తహసీల్దార్ పిర్యాదు చేసినా కదలని అధికార యంత్రాంగంపై పలు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమార్కులకు అండగా నిలిచి, అధికార



పార్టీ నాయకులకు లొంగి కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రాజకీయ ప్రలోబాలకు లొంగకుండా అధికార యంత్రాంగం కదలి, ప్రభుత్వ స్థలం ఆక్రమణకు ప్రయత్నిస్తూ, హెచ్చరికా బోర్డు మాయం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం

**మందమర్రి, మార్చి 03 (ప్రజాజ్యోతి):** మందమర్రి నేతకానిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు సోమవారం ప్రకటన ద్వారా ఆరోపించారు.నేతకానిలకు రావలిసిన ఎస్సీ రిజర్వేషన్ ఫలాలను మాలలు పొందుతున్నారని,వర్గీకరణలో నేతకాని కులానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఒక్క రోజు శాంతి దీక్ష చేసి అనంతరం అదనపు కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఎస్సీ వర్గీకరణ సవరణలో నేతకానిలకు దశాబ్దాలుగా అన్యాయం జరుగుతోందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ జస్టిస్ షమీమ్ అక్తర్ ప్రభుత్వానికి తప్పుడు నివేదిక అందజేశారని ఆరోపించారు.18 లక్షల పై నున్న తమ సామాజిక జనాభాని తక్కువ చూపించడం సరైనది కాదని అన్నారు. నేతకాని ప్రత్యేక గ్రూప్ కేటాయిస్తూ, నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ రాజమల్లు, కళాలి నరసయ్య, అనపర్తి యువరాజ్,గోమాశ రాజం, దుర్గం సంతోష్,జాడి గంగాధర్, కొండ గొర్ల శ్రీనివాస్,బెడ్డల లక్ష్మి, కామెర అనూష, దుర్గం గౌరీ మణి, కళాలి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న పంటలను కాపాడండి

మొదటి పేజీ తరువాయి...

సాగు నీరు అం దక రైతులు నష్ట పోతున్నామ ని వాపోయారు. గతవారం రో జుల నుండి తమ పంట పొలా లకు సాగు నీరు అందక వరి పంటలు ఎండి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. నీటి పారుదల శాఖ అ ధికారులకు తెలిపిన పై విష యంను పట్టించు కోవడంలేద ని వారు వాపోయారు.ఇకనై నా సదర్మాట్, కాలువ ద్వారా కడెం మండల ఆయా కట్టుకు సాగు నీటిని విడుదల చేసి పం టలను కాపాడాలని పై గ్రామా ల రైతులు జిల్లా కలెక్టర్ ను నీ టి పారుదల శాఖ ఉన్నతాధికా రులును కోరుతున్నారు.



## మాజీ గ్రంథాలయ చైర్మన్ సతీమణి విజయకు పరామర్శ

**జైనూర్, మార్చి 3(ప్రజా జ్యోతి)** అనారోగ్యంతో బాధపడు తున్న ఆసిఫాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు సతీమణి విజయన గత నెల రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకోవడంతో ఈ విషయం తెలుసుకున్న సోమవారం జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగితెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసాను కల్పించిన నాయకులు. ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్ రావు,జైనూర్ కాంగ్రెస్ నాయకుడు మెస్రం అంబాజీరావు, లింగాపూర్ మండల కాంగ్రెస్ నాయకుడు ఆత్రం అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ మెస్రం భూపతి పాల్గొన్నారు.



## బైక్ ఆక్సిడెంట్లో గాయాలపాలైన ఆదివాసీ నాయకుడు పరామర్శ

### పరామర్శించిన జైనుర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్

**జైనూర్ మార్చ్ 3 (ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో నివసిస్తున్న ఆదివాసీ నాయకుడు ఆత్రం శేషునారాయణ్ గత వారం రోజుల కింద బైక్ ఆక్సిడెంట్ జరగడంతో కాళ్లకి గాయం కావడంతో సోమవారం రోజున జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ రావు ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించాడు. అనంతరం ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ పార్టీ అడ్డంగా ఉంటుందని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్,జైనూర్ కాంగ్రెస్ నాయకుడు మెస్రం అంబాజీ, లింగాపూర్ మండల కాంగ్రెస్ నాయకుడు ఆత్రం అనిల్ కుమార్ పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ అధ్యక్షునికి పరామర్శ

**లక్ష్మణ చాంద, మార్చి 3 (ప్రజా జ్యోతి)** లక్ష్మణ చాంద మండలంలోని ముని పెల్లి గ్రామానికి చెందిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గోలి గంగాధర్ మామ సంగెం బద్దన్న ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ సోమవారం రోజున వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరితో పాటు మాజీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సిరాజుద్దీన్, సమ్మెట రవి, శేఖర్ ఉన్నారు.

# మాకు ఇంకెప్పుడు రుణమాఫీ

### మాఫీ కానీ రైతు రుణాలు
### ఆందోళన లో రైతులు
### రుణ మాఫీ కోసం ఇంకా ఎదురు చూపు

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 3, (ప్రజా జ్యోతి)** అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో రైతు రుణమాఫీ చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు పూర్తిగా రైతు రుణమాఫీ కాకపోవడం వల్ల అనేకమంది రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా రుణమాఫీ కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. బ్యాంకులు మాత్రం తీసుకున్న రుణాలను చెల్లించాలని రైతు లపై ఒత్తిడి చేస్తూనే ఉన్నారు. కనీసం తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లించాలని బ్యాంకు లు ఒత్తిడి తెస్తూనే ఉన్నాయి. కొందరు రైతులు తీసుకున్న రుణాలకు వడ్డీలు చెల్లిస్తూ ఉపశమనం పొందుతున్నారు. మరికొంత మంది రైతులు రైతు రుణమాఫీ కోసం ఎదురు చూ స్తూనే ఉన్నారు. ఇటు రుణ మాఫీ కాలేక,అటు వడ్డీ చెల్లిం చలేక అయోమయంలో పడి పోయి ఉన్నారు. ఇంకా రుణ మాఫీ కానీ రైతులు అయోమ యంలో ఉన్నారు. అన్ని అర్హత లు ఉన్న తమ పేర్లు ఎందుకు రాలేదో చెప్పాలంటూ వ్యవ సా యశాఖ అధికారులను అడిగి నా, బ్యాంకు అధికారులను సంప్రదించిన ఎలాంటి సమాధానం చెప్పలేని పరిస్థితి ఉంద ని అధికారులనుండి వస్తున్నా సమాధానం.ఆదిలాబాద్ జిల్లా లో వివిధ బ్యాంకుల ద్వారా రు ణాలు తీసుకున్న రైతుల సం ఖ్య 90 వేల ఉంటుంది. ఇంత మంది రుణాలు తీసుకున్నట్లు వ్యవసాయశాఖ ఇచ్చిన రిఫోర్ట్ ఆధారంగానే ఉన్నారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షు లు సంగెపు బొర్రన్న ఒక ప్రకట నలో తెలియజేశారు. రాష్ట్ర ప్ర భుత్వం ప్రకటించిన జిఓ నం బర్ 567 ప్రకరంగా ప్రతి రైతుకి రుణమాఫీ చేస్తామని గత 13 సెప్టెంబర్ 2023 వరంగల్ డిక్ల రేషన్ లో కాంగ్రెస్ పార్టీ నాయ కులు ప్రకటించినారు. ప్రస్తుత ముఖ్యమంత్రి హామీవ్వాడం తో రైతులు తమ అప్పులను బ్యాంకు వారికి చెల్లించలేక పో యారు. ఆదిలాబాద్ జిల్లాలో మొదటి విడుతలో రుణమాఫీ అయినా రైతుల సంఖ్య 18, 8 21 మంది రైతులకు 120.79 కోట్ల రూపాయలను ప్రభుత్వం జమ చేసింది.రెండో విడుతలో 17.647 మంది రైతులకి 201. 89 కోట్ల రూపాయలను విడు దల చేసింది.మూడో విడుతలో 19,493 మంది రైతులకి 286. 26 కోట్ల రూపాయలను విడు దల చేసింది. 55 వేల 961 మందికి 608.88 కోట్ల రూపా యల నిధులను మాత్రమే పం ట రుణమాఫీ చేసి, అదే విదం గా నాల్గవ విడుతలో 6607 మందికి పంట రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చేతు లు దులుపుకున్న దృశ్యం కనిపిస్తోంది.ప్రస్తుతం 62,568 మందికి మాత్ర మే రుణమాఫీ జరిగింద ని బొర్రన్న ఒక ప్రకటనలో తెలి పారు. నేరడిగొండ మండలం లోని తేజాపూర్ గ్రామానికి చెం దిన రుణమాఫీ కానీ రైతులు 1)వంజరి బుచ్చన్న అప్పు 1, 90,000 2) సత్వాయి వెంకట రమణకు 1,60,000 అప్పుం ది. వాంకిడి సుగుణాబాయి కి 1, 50,000 లు, కాలేవార్ నా రాయణ కు 1,20,000 అప్పుం ది. కె అరుణ్ 40,000 అప్పుం ది. ఇచ్చోడ కు చెందిన దేగల శంకర్ కు రూ 60 వేల అప్పు ఉంది.వీరికి ఇంకా రుణమాఫీ కాలేదు. ఇదేవిదంగా ఇంకా 27 వేల 432 మంది రైతులకి రుణమాఫీ కానటువంటి పరిస్థి తి ఉంది. విలాల ఇలాగా జిల్లా లో ఇంకా వేలాది మంది రైతు లు రుణమాఫీ కాక ఎదురు చూస్తూనే ఉన్నారు. వీరందరికీ ఎప్పుడు రుణమాఫీ చేస్తారని వారు ప్రశ్నిస్తూనే ఎదురు చూ స్తున్నారు.



### ఎలాంటి షరతులు లేకుండా రుణ మాఫీ చేయాలి: సంగెపు బొర్రన్న రైతు స్వరా జ్య వేదిక జిల్లా అధ్యక్షులు

ఆదిలాబాద్ జిల్లాలోని రైతు లకి ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి. కుటుంబ నే పత్యాన్ని పరిగణలోకి తీసు కొని రేషన్ కార్డుని మినహా హించి రుణమాఫీ చేయాలి. పట్టా పాస్ బుక్ ఆధారంగానే రెండు లక్షల రూపాయలు బ్యాంకులో అప్పున్న వారికీ పంట రుణ మాఫీ చేసి ఆదు కోవాలి.

# సిసిఐ ఫ్యాక్టరీని ప్రారంభించకపోతే ఆందోళనలు చేపడుతాం





### మాజీ మంత్రి జోగురామన్న

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 3, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ సీసీఐ సిమెంట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ తో పా టు ఎయిర్ పోర్ట్ పనులు ప్రా రంభించక పోతే ఆందోళనలు చేపడతామని మాజీ మంత్రి బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న హెచ్చరించా రు. సీసీఐ ఫ్యాక్టరీ తో పాటు ఎయిర్పోర్ట్ ప్రారంభంపై స్థానిక బీజేపీ ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు స్పష్ట మైన వైఖరి చెప్పాలని మాజీ మంత్రి జోగురామన్న డిమాండ్ చేశా రు. సోమవారం స్థానిక బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మీ డియాతో మాట్లాడారు. సీసీఐ సిమెంట్ ఫ్యాక్టరీ అంశంపై కేవ లం ఎంపీ, ఎమ్మెల్యే ప్రకటనల కు పరిమితమయ్యారని ఎద్దే వా చేశారు. బీజేపీ ఇచ్చిన హామీ ప్రకారం ఫ్యాక్టరీని ప్రా రంభించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.. గతంలో రాష్ట్ర ప్రభుత్వం పై నిందలు వేసిన స్థానిక బిజెపి నాయకులకు సీసీఐ పునరుద్ధ రణ విషయంలో ఇప్పుడు ఎవ రు అడ్డం వస్తున్నారో తేల్చి చె ప్పలేక నీళ్లు మింగు తున్నార న్నారు. ఆదిలాబాద్ జిల్లా యు వతకు ఎన్నికల ముందు సిసిఐ రీ ఓపెనింగ్ చేసి 5, 6వేల ఉ ద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చి, నేడు తుక్కు (స్క్రాబ్) కింద అమ్మేయడానికి టెండర్లు పిలవడం జరిగిందన్నారు. సిసి ఐ ప్రస్తావన కోర్ట్ కేసులో ఉన్న ప్పటికిని ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు. కార్మికు ల వేతనాలు, భూ నిర్వాసితు ల తో కలిసి మరోసారి యువ తను మోసం చేస్తున్నారని ఆ రోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికీని ఆది లాబాద్ జిల్లాకు స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో టి ఎస్ పి ఎస్ పరిశ్రమ ద్వారా సి సి ఐ ని పునరుద్ధరించేందుకు కేటీ ఆర్ ఆధ్వర్యంలో అప్పటి బిజె పి కేంద్ర మంత్రులు హన్స్ రాజ్ హై రే ను కలవడం జరిగింద న్నారు. స్థానిక బిజెపి ఎంపీ ఎ మ్మెల్యేలు ఎన్నికల ముందు ఇ చ్చిన హామీలు, గెలిచాక విస్మ రించడం జరుగుతుందన్నారు. ఆదిలాబాద్ ప్రజలకు సమా ధానం చెప్పలేకపోతే త్వరలో అఖిలపక్షంతో కలిసి రౌండ్ టే బుల్ సమావేశం ఏర్పాటు చేసి సిసిఐ పునరుద్ధరణ అంశంపై ఉద్యమాలు చేపడతామన్నా రు. ఈ కార్యక్రమంలో ఇజ్జగిరి నారాయణ, సాజిదుద్దీన్, ప్రభా కర్, అడప తిరుపతి, బట్టు స తీష్, కుమ్రరాజు, వినోద్, సా యి, ఆలం, తదితరులు పాల్గొన్నారు.